# ఆపరేషన్

కోటిగాడు గర్భ దరిద్రుడు, దరిద్రులకి సంతానోత్పత్తి చ్ఛ ఎక్కువని అంటారు. అది నిజమో అబద్ధమో తెలీదుగానీ కోటిగాణ్ణి చూస్తే మాత్రం నిజమేననిపిస్తుంది. అప్పటికీ నలుగురు మగ పిల్లలు, ఏడుగురు ఆడపిల్లలు. వాడికి పన్నెండో కాన్పులో మళ్ళీ ఆడపిల్ల పుట్టింది, వెంటనే కరువొచ్చేసింది.—

అందరూ కూటి కుడుపు పిల్లలు కాన్పులలో బలహీనమయిన భార్య చిక్కి శల్యమయింది, పనిచేయలేదు. కూలికి కోటిగాడొక్కడే వెళ్ళాలి అదీ అంతరికీ దాహం. కోటిగాడికి ఒక్క బెడ్డ అలవాటులేదు— అయినా ఒక్కడి సంపాదన ఎంతకు?

ఎవరో సలహా చెప్పారు:- కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించు కు-టే వంద రూపాయలకు పైగా యిస్తారని! వాడి జన్మలో ఒక్కసారిగా వందరూపాయలు చూచి ఎరుగడు!! అందుకే యీసారి నిర్ణయించుకున్నాడు. మిగిలినవి అన్నీ ఎలా వున్నా - ఆకరువులో - వందరూపాయలు కొన్ని లక్షలు!!

అందుకే ఇద్దరు ముగ్గురు కామందులనడిగి, కూలికొస్తానని ముందుగా గింజలు తెచ్చుకుని, ప్రక్క పట్టణంలోవున్న గవర్నమెంటు హాస్పిటల్‌కు ప్రయాణం కట్టాడు పిల్లా జెల్లాతో!

ఆ గింజలతో ఎట్లోనో కాలం గడిపితే, అన్నీపోను వచ్చేటప్పుడు వందరూపాయలతో ఇల్లు చేరవచ్చునని అతని ఆలోచన. అది అతని భార్యకు నచ్చింది. ధర్మాసుపత్రిలో చేర్చుకున్నారు. చేర్చుకునేటప్పుడు చీటి రాసిచ్చే అబ్బి పది పైసలు అడిగాడు లేకపోతే చీటి ఇవ్వనన్నాడు. ఇచ్చాడు కోటిగాడు కానీ— ఆ తరువాత—గది చూపిన వారికి, మంచం శుభ్రం చేసిన వారికి, వరండాలో పిల్లలతో అతన్ని వుండనిచ్చిన వారికి, నీళ్ళు పట్టుకునేందుకు, చిమ్మిన, లైటేసిన అబ్బికి, వాచ్‌మాన్‌కి, పాకివానికి, అందరికీ వరుసగా వాళ్ళవాళ్ళ స్థాయిలో ఆపరేషన్ తాలూకు డబ్బు పంచితే— తిరిగి వచ్చేటప్పుడు చేతిలో చిల్లిగవ్వ మిగలకుండా టికెట్ లేకుండా రైలెక్కి ఊరు చేరుకోవలసి వచ్చింది కోటిగాడికి.

ఇప్పుడు ఇంట్లో నూకలు లేవు—

పెళ్ళానికి పథ్యం లేదు—

పిల్లలు నోళ్ళు తెరుచుకున్నారు—

ఆపరేషన్‌కు పోకపోయినా బావుణ్ణు. అప్పులు మిగిలాయంటూ నీళ్ళు నమిలాడు కోటిగాడు.

❋

